ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -344 | పేజీలు - 8 వెల - 03/- | బుధవారం 1 ఏప్రిల్ 2026

# ఏప్రిల్ 14న దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్

## క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్ కే తొలి ప్రయోజనాలు: సీఎం చంద్రబాబు

**'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌తో క్వాంటం హార్డ్ వేర్ ఉత్పత్తి లక్ష్యం**

**2030 నాటికి గ్లోబల్ క్వాంటం హబ్‌గా ఏపీని తీర్చిదిద్దేలా ప్రణాళిక**

**క్వాంటం హార్డ్ వేర్ తయారీ ఎకోసిస్టంపై సీఎం చంద్రబాబు కీలక రౌండ్ టేబుల్ సమావేశం**

**అమరావత్లి, మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** అమరావతి క్వాంటం సెంటర్లో ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటర్ (టెస్టింగ్) ఏర్పాటు చేస్తున్నారని, ఇది విద్యార్థులకు క్వాంటం టెస్టు కోసం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి

మిగతా 2లో.






# రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

**కాంగ్రెస్ నేతల పై ప్రధాని మోదీ ఫైర్**

**ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ నిలకడగా ఉందని వ్యాఖ్య**

**కాంగ్రెస్ వదంతులు వ్యాపింపజేస్తోందని తీవ్ర విమర్శలు**

**గుజరాత్‌లోని డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించిన ప్రధాని**

**ఈ ప్రాజెక్టు ఆలస్యానికి కాంగ్రెసే కారణమని ఆరోపణ**

2లో.

# టోల్ ప్లాజాల వద్ద నగదుకు స్వస్తి..




## నేటి నుంచి కొత్త నిబంధన!

**ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే చెల్లింపులు**

**రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదా చేసేందుకే ఈ నిర్ణయం**

**ఫాస్టాగ్ లేని వాహనాలకు జరిమానాలు విధించే అవకాశం**

**ఫాస్టాగ్‌లో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోవాలని ప్రయాణికులకు సూచన**

**, న్యూఢిల్లీ మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఇది ఒక ముఖ్యమైన అప్‌డేట్. రేపటి (ఏప్రిల్ 1వ తేదీ) నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేయనున్నట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది.

మిగతా 2లో.

# పవన్ కల్యాణ్ శాఖకు అవార్డుల పంట..

**24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపి**

**డిప్యూటీ సీఎం నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు 5 జాతీయ అవార్డులు**

**రెండు విభాగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్**

**, న్యూఢిల్లీ మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న ఈ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది.

మిగతా 2లో.



# నేడు లోక్‌సభలో 'అమరావతి' బిల్లు

**2024 జూన్ 2 నుండి అమలులోకి**



**అమరావతి, న్యూఢిల్లీ మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** లోక్‌సభ ముందుకు నేడు (బుధవారం) అమరావతి బిల్లు రానుంది. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రూపొందించిన ఈ బిల్లును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రక్రియకు సంబంధించిన కసరత్తును కేంద్ర ప్రభుత్వ పూర్తి చేసింది. 2024 జూన్ రెండవ తేది నుండి అమరావతికి చట్టబద్ధత అమలులోకి

మిగతా 2లో.

# ఇస్ఫహాన్‌పై బాంబుల వర్షం

**బంకర్ బస్టర్లతో అమెరికా విధ్వంసం**

**దుబాయ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడి**

**హార్ముజ్‌లో టోల్ వసూలుకు ఇరాన్ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదముద్ర**

**'ధైర్యం చూపండి..చమురు తెచ్చుకోండి' : రెచ్చగొడుతున్న ట్రంప్**

**అమెరికా అధ్యక్షుల మెహర్బానీ కోసం గల్ఫ్ దేశాల వెంపర్లాట**



2లో.

# చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

**తుప్పపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు**

**కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి**

**అమరావతి, మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు.

మిగతా 2లో.



# అసత్య ప్రచారం

**గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం**

**డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష**

**సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని సూచన**



2లో.

# వైసిపి వలసదారులపట్ల అప్రమత్తం

**అవసరం కోసం వచ్చే అవకాశవాదులతో జాగ్రత్త**

**పార్టీలో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు-పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ హెచ్చరిక**



**అమరావతి,, మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని.. అవసరం కోసం వచ్చే అవకాశవాదులు పార్టీలో కొనసాగుతారనే గ్యారంటీ లేదన్నారు. కష్ట సమయంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారిని చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ.. చర్చించి నిర్ణయం తీసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు.

మిగతా 2లో.

# రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

## కాంగ్రెస్ నేతల పై ప్రధాని మోదీ ఫైర్

**, న్యూఢిల్లీ మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారతదేశం స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్-థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ వదంతులను ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని మోదీ అన్నారు. "ప్రపంచంలోని ఎన్నో దేశాలు అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. డీజిల్, పెట్రోల్, గ్యాస్ సమస్యలతో సతమతమవుతున్నాయి. అయితే, మన విజయవంతమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల భారత్ ఈ పరిస్థితులను అదుపులో ఉంచగలిగింది" అని ఆయన వివరించారు. చిన్న దేశాల నుంచి అగ్రరాజ్యాల వరకు ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం



పెరిగాయని, కానీ భారత్ మాత్రం ఆ భారాన్ని ప్రజలపై పడనీయడం లేదని తెలిపారు.

ఈ వాస్తవాలను కాంగ్రెస్ చూడలేకపోతోందని మోదీ విమర్శించారు. "దేశానికి ఐక్యత అవసరమైన ఈ సమయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందుంది. ధైర్యం చెప్పాల్సిన చోట భయాన్ని, వదంతులను వ్యాపింపజేస్తున్నారు. రాజకీయ రాబందుల్లా దేశంలో గందరగోళం కోసం ఎదురుచూస్తూ, ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇంధన ధరల విషయంలోనూ ప్రజలను క్యూలలో నిలబెట్టి లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించడంపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌బేస్ అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేశ భద్రతకు ఇది చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ జరిగిందని గుర్తుచేశారు. "అప్పుడు ఢిల్లీలో అధికారంలో ఉన్నవారికి గుజరాత్‌పై ఎందుకో ద్వేషం. ఏళ్ల తరబడి ఫైళ్లను తొక్కిపెట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. మీరు నన్ను ఢిల్లీకి పంపిన తర్వాత ఆ ఫైళ్లను బయటకు తీసి, ఈ ఎయిర్‌బేస్‌ను పూర్తి చేశాను" అని మోదీ తెలిపారు. ఈ అలస్యానికి కాంగ్రెస్ వైఖరే కారణమని, దేశ భద్రత విషయంలో వారి ప్రవర్తనను జాతి ఎప్పటికీ క్షమించదని అన్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూశారని మోదీ ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడే శక్తుల మాదిరిగా కాంగ్రెస్ మాట్లాడుతోందని విమర్శించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చూపిన ఐక్యతను ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తర గుజరాత్ అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, దేశీయ, అంతర్జాతీయ సవాళ్లను భారత్ ఎలా ఎదుర్కొంటుందో చెప్పడానికి నిదర్శనమని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

**మొదటిపేజీ తరువాయి**
రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది



అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్ట సాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి

వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్టు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా తుంగభద్ర గేట్ల బిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినందుకు సీఎంకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు.

# వైసిపి వలసదారులపట్ల అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి**
మంగళవారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.. అందుకనుగుణంగా శ్రేణుల్ని సిద్ధం చేయాల్సి ఉందన్నారు. యాక్టీవ్ కావాలంటూ జిల్లా పార్టీ అధ్యక్షులకు సూచించారు. యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహిస్తూ కష్టపడే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పార్టీనే సుప్రీమ్ అనేది ఎమ్మెల్యేలకు సైతం స్పష్టం కావాలన్నారు. వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయని పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ప్రతి బూత్‌కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించిందని వివరించారు. రెవెన్యూ విషయాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎంత మాత్రం ఉండకూడదని వివరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలు, పెట్టుబడిదారుల్ని బెదిరించే వ్యవహారాల్లో ఎమ్మెల్యేల పాత్ర ఉంటే పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని కుండబద్దలు కొట్టారు. పార్టీ బీ ఫామ్ ఇస్తేనే వాళ్లు మళ్లీ ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలంటూ వారికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తీరు పార్టీకి నష్టం చేసేలా ఉంటే ఉపేక్షించేందుకు అధినేత సీఎం చంద్రబాబు సిద్ధంగా లేరని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెండింగ్ నామినేటెడ్ పదవులన్నీ ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సమన్వయకర్తలు భూమిరెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్ కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుదామన్నారు. వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టమని చెప్పారు. మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిదని అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్ అని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. నాయకులను తయారు చేసే కార్ఖానా టీడీపీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చిందని చెప్పారు. గ్రామ స్థాయి నాయకుడు బాగా పని చేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాల్సి ఉందన్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని క్లస్టర్ ఇంచార్జ్‌లకు స్పష్టం చేశారు. చంద్రబాబే మన అధినేత అని తెలిపారు. మనందరం కార్యకర్తలమని పేర్కొన్నారు. ఆయనే మన సేనాధిపతి అని.. మనం సైనికులమని.. దీనిని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్(సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్ వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి లోకేశ్ మండిపడ్డారు. ఆ జబ్బు నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిదని నారా లోకేశ్ ఈ సందర్భంగా చమత్కరించారు. అందుకే పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తున్నామని చెప్పారు. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోందన్నారు. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు కృషే కారణమని.. కలిసికట్టుగా పనిచేయాలంటూ శ్రేణులకు మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

----

# గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అసత్య ప్రచారం

**విజయవాడ,, మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** వదంతుల కారణంగా ఒకే సారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45

రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజీల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమర్షియల్ గ్యాస్ వినియోగించే వారు జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ విషయంలో హోటల్స్, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 17 రోజుల వరకు ఎటువంటి ఇబ్బంది లేనంతగా గ్యాస్, ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. ఎల్.పి.జి, పెట్రోల్, డీజీల్‌పై ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ం

# నేడు లోక్‌సభలో 'అమరావతి' బిల్లు

**మొదటిపేజీ తరువాయి**
వచ్చేలా ఈ బిల్లును రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును సవరించి రాష్ట్ర రాజధానిగా అమరావతి పేరును చేర్చాలని, తద్వారా చట్ట బద్దత కల్పించాలని మార్చి 28వ తేదిన రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఆ తీర్మానంలో ప్రతిపాదించిన వివిధ అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం తాజా బిల్లు లక్ష్యాలులో చేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 ప్రకారం హైదరాబాద్ పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగే విషయం తెలిసిందే. ఆ గడువు 2024 జూన్ ఒకటవ తేదితో ముగియడంతో రెండవ తేది నుండి అమరావతిని రాజధానిగా గుర్తించాలని తాజా బిల్లులో పేర్కొన్నారు. ఆ మేరకు పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5, సబ్‌సెక్షన్ 2లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా పేర్కొంటూ, 2024 జూన్ రెండవ తేది నుండి అమలులోకి వచ్చేలా సవరిస్తూ ప్రతిపాదించారు.

పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధతకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాజధాని ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ ఉత్సవాలు నిర్వహించనున్నారు.

# టోల్ ప్లాజాల వద్ద నగదుకు స్వస్తి..

**మొదటిపేజీ తరువాయి**
ఇకపై టోల్ రుసుములను ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ పద్ధతుల్లో మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు దేశంలోని అన్ని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై కొత్త నిబంధన అమల్లోకి రానుంది.రహదారుల వ్యవస్థను ఆధునికీకరించడంలో భాగంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదా చేయాలనే లక్ష్యంతో నగదు రహిత విధానాన్ని అమలు చేస్తున్నారు. టోల్ వసూళ్లలో పారదర్శకతను పెంచడంతో పాటు వాహనాలు టోల్ గేట్ల వద్ద ఆగకుండా వేగంగా వెళ్లేందుకు ఇది దోహదపడుతుంది. దీనివల్ల ఇంధన వినియోగం తగ్గి, కాలుష్యం కూడా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.అయితే, ఈ మార్పు వల్ల డిజిటల్ చెల్లింపులకు సిద్ధంగా లేని కొంతమంది ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. సరైన ఫాస్టాగ్ లేని లేదా అందులో తగినంత బ్యాలెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించవచ్చు. కొన్ని సందర్భాల్లో అటువంటి వాహనాలను టోల్ ప్లాజా వద్ద నిలిపివేసే అవకాశం కూడా ఉంది. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశారు. ఒకవేళ ఫాస్టాగ్‌లో సమస్య ఉంటే, టోల్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉండే క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యూపీఐ ద్వారా తక్షణమే చెల్లింపులు చేయవచ్చు. అయితే, కొన్నిసార్లు నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఈ లావాదేవీలు ఆలస్యం కావచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.అందువల్ల ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందే ఫాస్టాగ్ గా యాక్టివ్‌గా ఉంచుకోవడం, దానిలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోవడం చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. ఫాస్టాగ్‌ను తమ బ్యాంకు ఖాతాతో సరిగ్గా లింక్ చేసుకోవడం కూడా ముఖ్యం. ముందుజాగ్రత్తగా స్మార్ట్‌ఫోన్‌లో పనిచేసే యూపీఐ యాప్‌ను సిద్ధంగా ఉంచుకోవడం మంచిది. ఈ మార్పు భారతీయ రహదారుల వ్యవస్థను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా మార్చడంలో ఒక కీలక ముందడుగుగా పరిగణిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ శాఖకు అవార్డుల పంట..

**మొదటిపేజీ తరువాయి**
వివరాల్లోకి వెళితే... రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.

గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.


# ఏప్రిల్ 14న దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్

**మొదటిపేజీ తరువాయి**
చంద్రబాబు నాయుడు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం క్వాంటం వ్యాలీ, హార్డ్‌వేర్ ఎకోసిస్టమ్స్‌పై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హార్డ్‌వేర్ ఉత్పత్తి, ఆల్గారిథమ్స్ రూపకల్పన వంటివి చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ దేశానికి కొత్త దిశను చూపిస్తుందన్నారు. 2030 నాటికి ప్రపంచంలో ఐదు గ్లోబల్ హబ్‌లలో ఒకటిగా అమరావతి నిలుస్తుందని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం ఐటిని, ఇప్పుడు క్వాంటంను అందిపుచ్చుకుంటు న్నామని తెలిపారు. అవేర్ ద్వారా రియల్‌టైమ్ డేటా సేకరించడంతోపాటు రియల్‌టైమ్‌లో నిర్ణయాలు జరిగేలా చేపట్టామని తెలిపారు. ఎఐ డాక్టర్, ఎఐ ట్యూటర్, ఎఐ అగ్రనామిస్ట్ వంటి సేవలు పౌరులకు అందాల్సి ఉందని తెలిపారు. అమరావతిలో నిర్మిస్తున్న రాజధాని ఎనిమిది టవర్లలో ఆవిష్కరణలు, పరిశోధనలు, స్టార్టప్‌లకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. హార్డ్‌వేర్‌ను దిగుమతి చేసుకోకుండా ఇక్కడే తయారు చేసుకునేలా ప్రణాళిక ఉంటుందని వివరించారు. దీనికి అవసరమైన టెక్నాలజీ అందించాలని నేషనల్ క్వాంటం మిషన్‌ను కోరారు. రానున్న రోజుల్లో అత్యుత్తమ క్వాంటం హబ్‌గా రాష్ట్రం నిలుస్తుందని నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టరు డాక్టర్ జెవిబి రెడ్డి తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఏర్పాటైన నేషనల్ క్వాంటం మిషన్ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పాటుకు సిఎం చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐబిఎం, టిసిఎస్ వంటి సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం టెక్నాలజీకి పెద్దయెత్తున చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఇప్పటికే వేలాది మందికి శిక్షణ ఇస్తున్నామని, దీనికి జాతీయ క్వాంటం మిషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనేక కంపెనీలు, స్టార్టప్‌లు దీనిలో భాగస్వామ్యం అవుతున్నాయని పేర్కొన్నారు. ఎపి క్వాంటం మిషన్ అపెక్స్ కమిటీ ఛైర్మన్ మద్రాసు ఐఐటి డైరెక్టరు డాక్టర్ కామకోటి ఆన్‌లైన్లో మాట్ల్లాడారు. అమరావతి క్వాంటం సెంటర్ పరిధిలోకి రానున్న మూడేళ్లలో వెయ్యికిపైగా స్టార్టప్‌లు వస్తున్నాయని తెలిపారు. దీనికి అనుగుణంగా సదుపాయాలు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. అమరావతి క్వాంటం సెంటర్ (ఎక్యూసి) డైరెక్టరు సివి శ్రీధర్ మాట్లాడుతూ.. 2030 నాటికి ప్రపంచంలో టాప్ 5 క్వాంటం హబ్‌లలో అమరావతి ఒకటిగా నిలవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం ఎనిమిది టవర్లతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామని, ఏప్రిల్ 14న మేథాటవర్స్, ఎస్ఆర్ఎంలోని సెంటర్లలో క్వాంటం కంప్యూటర్ టెస్టు జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబరు నాటికి ఇన్నోవేషన్ సెంటర్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు.ఎక్యూసి ఎక్స్‌పర్ట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కె సత్యనారాయణరాజు మాట్లాడుతూ.. అమరావతిలో నిర్మించే ఎనిమిది టవర్లలో రెండిటిని క్వాంటం టెక్నాలజీ హార్డ్‌వేర్ ఆపరేషనల్ సిస్టమ్ కోసం నిర్మిస్తున్నారని తెలిపారు. క్యూబీట్స్ ప్రతినిధి మల్లికార్జున్ మాట్లాడుతూ.. తమ సంస్థ డీప్ టెక్నాలజీ, పొజిషనింగ్, లేజర్ అప్లికేషన్, సెమీ కండక్టర్ వంటి అంశాల్లో పనిచేస్తుందని తెలిపారు. క్వాంటం ఎఐ గ్లోబల్ ప్రతినిధి చిట్టూరి సంజరు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థినీ క్వాంటం నిపుణుడిగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సీడాక్ ప్రతినిధి మాగేష్ యథిరాజన్, డిడాట్ ప్రతినిధి డాక్టర్ రాజకుమార్ ఉపాధ్యాయ, క్యూబిట్ ఫోర్స్ ప్రతినిధి డాక్టర్ వెంకట సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ సతీష్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్ఫహాన్‌పై బాంబుల వర్షం

టెహ్రాన్: ఇరాన్‌లో అణుకేంద్రాలు కలిగి ఉన్న కీలక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై 2వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో భీకర స్థాయిలో విరుచుకుపడింది. దీంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. అమెరికా అధికారులను ఉటంకిస్తూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఈ విషయాన్ని పేర్కొంది. మరోపక్క ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'ట్రూత్ సోషల్'లో పోస్టు చేశారు. దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అయితే, ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా- ఇజ్రాయిల్ దాడులకు పాల్పడ్డాయని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. దాడుల నేపథ్యంలో ఈ ప్రాంతంలో వరుస పేలుళ్లు చోటుచేసుకోగా భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీనిపై ఇరాన్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. ఇరాన్ సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇస్ఫహాన్‌లో ఓ భూగర్భ కేంద్రానికి తరలించినట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## ఉజ్జయినిలో ప్రత్యేక పూజలు చేసిన
# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాలేశ్వరునికి, మహంకాళి అమ్మవార్లకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు విశేష పూజలు చేశారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్లకు కుంభమేళా (సింహస్థ) జరుగుతుందని. ఉజ్జయిని చారిత్రాత్మక కేంద్రం, మోక్షదాయిని నగరమని పిలువబడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు

# అనాధ వృద్ధురాలికి కి దహన సంస్కారాలు చేసిన రాయలసీమ శకుంతల





**కర్నూలు ప్రతినిధి, మార్చి 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఈరోజు ఉదయం 5 గంటలకు మీసాల మారెమ్మ అనే వృద్ధురాలు మృతి చెందడం జరిగింది. రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వసతి గృహనిర్వాకురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ మీసాల మారెమ్మ అనే వృద్ధురాలు మూడు సంవత్సరాల నుండి మా వసతి గృహంలో ఉంటుంది. ఆమెకు సంబంధించిన వాళ్ళు ఎవరూ లేరు ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నది. రోజు మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటలకు మరణించింది. ఆమెకు ఎవరు లేని కారణంగా దహన సంస్కారాలు నేనే చేయడం జరిగిందన్నారు. సమాజంలో తల్లిదండ్రుల ఆలనా పాలన కొడుకులు, కోడళ్ళు కూడా పట్టించుకోవడం మానేశారు. రోజురోజుకు మానవతా విలువలు దిగజారి పోతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకులు పాల్గొన్నారుద

## ఆలూరు నియోజకవర్గం ఆరు నెలల్లో అభివృద్ధి




**చిప్పగిరి, మార్చి, 31,( రిపబ్లిక్ న్యూస్)** ఆరు నెలల్లో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం తెలిపారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి ఆలూరు లో అభివృద్ధి లేదు అని , అభివృద్ధి అంటే దమ్ము ధైర్యం కాదని ప్రజలను భయం ప్రాంతాలు చేయడం అవుతుందని మా ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్న రాష్ట్రం ఎన్డీఏ కుట్రమీ ప్రభుత్వం నడుస్తుందని, 2019 నుంచి 2024 మీరు మీ ప్రభుత్వం అధికారంలో ఉందని మీరు ఏమీ అభివృద్ధి చేశారని, ప్రతి మండలములో ప్రజల సమస్యలు తెలుసుకొని వైకుంఠం జ్యోతి గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మీరు వెళ్ళితే కనబడతాయని , ఎమ్మెల్యే ఇంటి ముందు నుండి గుండమ్మ అవ్వ గుడి దగ్గరకు సిసి రోడ్డు వేశామని అది అభివృద్ధి కాదా అని, మీరు ఎనర్జీ ఎస్ నుండి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి తప్ప మన రాష్ట్రం అభివృద్ధి లేదని తెలిపారు కానీ మా ప్రభుత్వం యెన్ డి ఏ కూటమితో పని చేస్తుందని మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్ ఆర్ జి ఎస్ లేదా లేక దానిని ఉపయోగించలేదా అని, చిప్పగిరి లోనే వికలాంగుల భవనము 30 లక్షలతో, ఎంఆర్సి బిల్డింగ్ 20 లక్షలతో , నేమకల్ హెల్త్ సెంటర్ 30 లక్షలతో పనులు జరుగుతున్నాయని, ఇది అభివృద్ధి కాదా అని, ఇది కేవలం ప్రజలను తప్పు దోవ పట్టించడానికి మీరు మాట్లాడుతున్నారని, మా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సూపర్ సిక్స్ పథకాలను అభివృద్ధి చేసి చూపించారని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొన్ని లక్షలు విడుదల చేశారని, ఇది అభివృద్ధి కాదా అని ఏవైనా సమస్యలు ఉంటే చర్చించుకుందాం అని, వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ కు ఒక్కటే ఆలోచనని ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చేయాలని ఒకటే లక్ష్యం వైకుంఠ దంపతులకు ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జనార్దన్ స్వామి, బోగేస్ స్వామి, దౌల్తాపురం రామాంజనేయులు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మ దేవి ఆలయం కు
# 30 వేల వంట సామాగ్రి విరాళం





**చిప్పగిరి, మార్చి , 31,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో సుంకులమ్మ దేవి ఆలయ సామాగ్రికి 30 వేల వంట సామాగ్రి సంజప్ప యాదవ్, సుంకమ్మ యాదవ్ దంపతుల కుమారుడు కిష్టప్ప యాదవ్, మనవడు వేణు యాదవ్ విరాళంగా అందజేశారు, గుడి సేవకు భక్తి, నమ్మకం, ఎంతో ఘనంగా కొనసాగుతుంది, భక్తుడు కిష్టప్ప యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు పాల్గొని గుడి అభివృద్ధికి తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో జైపాల్ యాదవ్, కొనకొండ్ల ఓబన్న, గారింటి నాగేంద్ర, పూనమ్ శీన, గుజ్జుల ఈరన్న, గుడిసె రంగన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు దేవుళ్ళు మీరు డబ్బుకు దాసోహమయితే
# ప్రజాస్వామ్యం ఖుని అయినట్లే

### బుగ్గన మధుసూదన్ రెడ్డి
### సామాజిక విశ్లేషకుడు




**బేతంచర్ల ప్రతినిధి, మార్చి 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఎన్నికల వేళ కోడ్ అమలులో ఉంటునప్పటికి పోలీసు వారి తనిఖీలో మాత్రం ప్రతి ఎన్నికల వేళ లక్షలాది రూపాయలు బయటపడుతున్న వైనం అత్యంత బాధాకరం, మాములుగా అయితే ఏ ఒక్కరూ కూడా ఉడతాభక్తిగా తమ డబ్బులను ఇతరులకు ఇవ్వడమో, పేదవారికి దానం చేయడమో జరుగదు.అయితే ఈ ఎలక్షన్స్ పుణ్యమా అని కొంతమంది పార్టీల నాయకులు ప్రజల ఓట్లకు గాలం వేసేందుకు డబ్బు అనే వజ్రాయుధాన్ని అత్యంత సమర్ధవంతంగా ఉపయోగించుకుంటూ వుంటారు అనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం.ఇది ఇలా వుంటే ఎన్నికల కోడ్ అమలులో వున్న వేళ పోలీసు వారు తమ విధి నిర్వహణలో రోడ్లపై వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తున్నపుడు ఆ తనిఖీల్లో లక్షలాది రూపాయలు ఎన్నికలు జరిగే ప్రతి సందర్భంలో బయటపడుతుండటం,ఆ విచ్చలవిడి డబ్బు ఖచ్చితంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకై ఉపయోగించే డబ్బే అని నిర్ధారణ అవుతుండటాన్ని బట్టి ఈ ప్రజాస్వామ్యంలో డబ్బు అనేది ఎంతటి బలమైన సాధనంగా తమ విశ్వ రూపాన్ని,ప్రతాపాన్ని చూపుతున్నదో మనం ఇట్టే ఊహించవచ్చు.అయితే అయా పార్టీల గెలుపు అవకాశాలను తీవ్ర స్థాయిలో ప్రభావితం చేసే నిర్ణయాత్మక శక్తులు మాత్రం ఖచ్చితంగా మన ఓటరు దేవుళ్లే అనడంలో ఎలాంటి అవాస్తవానికి తావు లేదు.అయితే ఈ ఓటరు దేవుళ్ళు పొరపాటున ఈ డబ్బు అనే బలహీనతకు దాసోహమయ్యి స్వేచ్ఛగా వేయాల్సిన తమ అమూల్యమైన ఓటును కాసులకు అమ్ముడుపోయి ఓటు వేస్తే మాత్రం మన ప్రజాస్వామ్యం నిట్ట నిలువునా ఖుని అయ్యినట్లే.అయితే ఓటరు దేవుళ్ళు ఎప్పుడు అయితే డబ్బు అనే మాయల మంత్రదండానికి ఆశపడి,కక్కృతి పడి,లాలూచి పడి తమ ఓటును అమ్ముకున్నారంటే మాత్రం అంతకుమించిన దౌర్భాగ్యం,దారుణం మరొకటి ఈ ప్రజాక్షేత్రంలో ఉండదు కాక ఉండదు.అంటే దీని అర్ధం అందరూ ఓటర్లు డబ్బుకు అమ్ముడుపోతారు అని కాదు,కొందరు నిరక్షరాస్యులు,డబ్బు అత్యవసరం వున్న,పూట కూడా గడవడం గగన కుసుమం అయిన నిరుపేదలు పొరపాటున తమ ఓటును అమ్ముకున్న కూడా కొంతమంది అయా పార్టీల నాయకుల ముందు తమ హక్కులను,లక్ష్యాలను కాలదన్ని మరీ వారి కాళ్ళ ముందు వారంతా జాగిర్ల పడినట్లే లెక్క.కాబట్టి ఇకనైనా ప్రతి ఒక్క ఓటరు దేవుడు కూడా తమ స్వాభిమానానికి,నైతికతతో కూడిన తమ ఓటు హక్కుకు కట్టుబడి ఎలాంటి పరిస్థితుల్లో ఈ డబ్బు అనే మాయలో పడి తమ వ్యక్తిత్వాన్ని అమ్ముకునే స్థాయికిదిగజారిపోకూడదు.ఎందుకంటే ఎప్పుడయితే ఓటరు మహాశయులు తమ ఓటును డబ్బుతో ముడిపెడతారో ముమ్మందు మీరు ఏదేని సమస్య పై ప్రజాప్రతినిధులను ప్రశ్నించే,నిలదీసే అవకాశాన్ని ఖచ్చితంగా,చేజేతులారా కోల్పోతారు అనే పచ్చి యదార్థమైన విషయాన్ని ఎలాంటి పరిస్థితుల్లో మీరు మరువకూడదు. ఏదిఏమైన డబ్బు పోగుట్టుకుంటే మళ్ళీ ఎలాగోలా సంపాదించుకోవొచ్చు,అయితే డబ్బుకు ఆశపడి ఏకంగా మన విలువైన వ్యక్తిత్వాన్నే అమ్ముకొని మరీ ఓటు వేసే కు సంస్కృతికి మనం బీజం వేశామంటే మాత్రం ఖచ్చితంగా అది మన దిగజారుడు వ్యవహారశైలికి ఓ ప్రబల నిదర్శనంగా నిలువడం తథ్యం. కాబట్టి ఓటరు మహాశయులం అయిన మనమందరం నైతిక విలువలకు పెద్ద పీట వేసి,మంచి నడవడిక ఉన్నత వ్యక్తిత్వంతో మన అత్యంత ప్రతిష్టాత్మక ఓటును ఎవరి ప్రొద్భలం,ఒత్తిడి ప్రమేయం ఏ మాత్రం లేకుండా ఓటుకు నోటు అనే అనాగరిక ధోరణికి గుడ్ బై
చెప్పి,స్వేచ్ఛగా,నిర్భయంగా మనకు నచ్చిన నాయకునికి ఓటు వేసి మన వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టుకుందాం.ఏమైనా రాబోయే 2029 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎలక్షన్స్ లో విచ్చలవిడిగా లక్షల రూపాయలను ఎరవేసి మరీ ఎలాగోలా ఓటరు మహాశయులను మభ్య పెట్టి తమ పని కానించుకుందాం అనే కొంతమంది అయా పార్టీల నాయకుల కుట్రలు,కుతంత్రాలకు ఓటరు దేవుళ్ళు బలి అవ్వకుండా, శునకాలకు బిస్కెట్ లు ఇచ్చి వాటిని ఎలా వశబరచుకుంటారో అ స్థాయికి మన ఓటరు దేవుళ్ళు దిగజారిపోకుండా తమ స్వార్థం,స్వలాభం కోసం కొంతమంది పార్టీ నాయకులు ఇచ్చే డబ్బును ఖచ్చితంగా, ఖరాకండిగా మన ఓటరు దేవుళ్ళు తిరస్కరిస్తే మన ప్రజాస్వామ్యం మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా వర్దిల్లడం తథ్యం!ఇక ఏమి చేయాలి అనేది అంతా మన ఓటరు దేవుళ్లపై ఆధారపడి ఉంది.వారు ఇచ్చే తాయిలాలకు అమ్ముడుపోయి వారికే ఓట్లు వేస్తారో లేదా వారిచ్చే డబ్బుకు జై కొట్టకుండా,తల ఆడించకుండా వారి అభ్యర్ధనను సున్నితంగా తిరస్కరించి తమ ఓటు విలువను కాపాడుకుంటారో అంతా ఓటరు దేవుళ్ళం అయిన మన చేతుల్లోనే ఉంది!

## పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రామభూపాల్ రెడ్డి కృషితో
# భూ నిర్వాసిత రైతులకు న్యాయం





**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం పరిధిలోని పాలకొలను, హుసేనాపురం గ్రామాలకు చెందిన ఐ=ఐూ భూనిర్వాసిత రైతులు తమకు న్యాయం జరిగిందన్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి కృషి వలన భూ పరిహారం అందడంతో రైతులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మొత్తం 21 మంది రైతులు కాటసాని రాంభూపాల్ రెడ్డిని కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు ఎకరాకు రూ. 4.30 లక్షల చొప్పున మొత్తంగా రూ. 1 కోటి 30 లక్షలకు పైగా పరిహారం చెల్లించబడినట్లు వెల్లడించారు.కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు న్యాయం జరిగిందని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాటసాని రామభూపాల్ రెడ్డి పాత్ర ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు

# టిడిఆర్ బాండ్ల జారీకి వేగం

## రహదారి విస్తరణ పనులకు మార్గం సుగమం

**కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు విస్తరణకు సిద్ధం**

**180 ఆస్తులపై ప్రభావం బాధితులు త్వరగా సమ్మతి పత్రాలు ఇవ్వాలని కమిషనర్ పిలుపు**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 31)**కర్నూలు నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు సంబంధించి టిడిఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ల జారీ ప్రక్రియను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు.నగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు చేపట్టనున్న రహదారి విస్తరణ (ఆర్డీపి-2) పనుల పురోగతిని మంగళవారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కే.ఎం. హాస్పిటల్ వద్ద విస్తరణ కొలతలను తనిఖీ చేసి అధికారులకు సూచనలు ఇచ్చారు.కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు.ఈ విస్తరణ పనుల వల్ల మొత్తం 180 ఆస్తులు ప్రభావితమవుతాయని, ఇప్పటివరకు సుమారు 50 మంది బాధితులు సమ్మతి పత్రాలు సమర్పించారని వెల్లడించారు. మిగిలిన ఆస్తి యజమానులు కూడా వెంటనే తమ సమ్మతి పత్రాలు సమర్పిస్తే టిడిఆర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మధుగోపాల్, మాజీ కార్పొరేటర్ కురుబ పరమేష్, ఇంచార్జ్ మహేబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టేబుల్ బహుకరణ




**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 31 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం కోటూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి ఎగవింటి గురు కార్తీక్ ఇటీవల విడుదలైన నవోదయ పరీక్షలో అర్హత సాధించాడు అతని తండ్రి సురేష్ పాఠశాలకు టేబులు డొనేట్ చేయడం జరిగింది మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి తిరుమలమ్మ గురు కార్తీక్ ను అభినందించారు. గతంలో పాఠశాలలో కేవలం ఐదు మంది మాత్రమే ఉపాధ్యాయులు ఉండేవారని కానీ ప్రభుత్వం ఇప్పుడు 9 మంది ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని అందువల్ల విద్యార్థుల పట్ల ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోటూరు పాఠశాల అభ్యున్నతకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బళ్ళాపురం మురళి తెలియజేశారు.గురు కార్తీక్ నవోదయ ఎంపిక పట్ల పలువురు గ్రామస్తులు మరియు విద్యార్థుల, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్కే భాగ్యలక్ష్మి ,తేజస్విని, బాబు రమేష్, షాహిన్, రమణమ్మ ఉషారాణి, శివకుమార్ , రమణా పాల్గొన్నారు.

# రాజధాని అంశాన్ని రాజ్యాంగ పరిధిలోకి తీసుకురావాలి

**: డిసిసి అధ్యక్షుడు క్రాంతి నాయుడు-స్థిరత్వానికి రాజ్యాంగ సవరణే మార్గం**

**-రాయలసీమకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 31)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అంశాన్ని రాజ్యాంగ పరిధిలోకి చేర్చాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు. స్థానిక కళా వెంకట్రావు భవనంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు.మార్చి 28న అమరావతిలో శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన రాజధాని తీర్మానం రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబించినప్పటికీ, అది కేవలం సిఫారసు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. చట్ట సవరణ అధికారం పార్లమెంట్‌దేనని, భవిష్యత్తులో మార్పులకు అవకాశం ఉండటంతో దీర్ఘకాల స్థిరత్వం కోసం రాజ్యాంగ సవరణ అవసరమని తెలిపారు.ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణకు ఉన్న కఠిన ప్రమాణాలు రాజధాని అంశాన్ని శాశ్వతంగా నిలబెడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో రాజధాని వ్యవస్థపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటం గమనించదగిన విషయమని అన్నారు.రాష్ట్ర రాజధాని తరచుగా మారే అంశం కాదని, ప్రస్తుత తీర్మానం ఒక ముందడుగు మాత్రమేనని, నిజమైన స్థిరత్వం రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అమరావతిని రాజధానిగా మద్దతు ఇస్తోందని స్పష్టం చేసిన ఆయన, రాయలసీమ ప్రజలకు అన్యాయం జరగకుండా హామీ మేరకు హైకోర్టు బెంచ్‌తో పాటు ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపుగా డా. హేమ నళినికి ఘన వీడ్కోలు

**స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ తొలి సిఎస్ఆర్ఎంఓగా విశిష్ట సేవలు -సహచరుల ప్రశంసలు, సన్మాన కార్యక్రమం ఘనంగా**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 31)**
స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ తొలి సిఎస్ఆర్ఎంఓగా సేవలందించిన డా. హేమ నళినికి పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మరియు ఏపీజీడీఏ అసోసియేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. సి.ఎస్.కె ప్రకాష్ మాట్లాడుతూ, డా. హేమ నళిని వివిధ హోదాల్లో విశేష అనుభవంతో సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిబద్ధతతో సేవలు అందించడం వారి ప్రత్యేకత అని తెలిపారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా నిష్కళంకంగా పదవీ విరమణ చేయడం గొప్ప విషయం అని అన్నారు.సన్మాన గ్రహీత డా. హేమ నళిని మాట్లాడుతూ, ప్రభుత్వ సేవ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. కరోనా సమయంలో సమాజానికి సేవ చేయడం, చివరి దశలో క్యాన్సర్ రోగులకు సేవలందించడం తనకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తే దైవానుగ్రహం లభిస్తుందని తెలిపారు.ఏపీజీడీఏ అధ్యక్షుడు డా. బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ, డా. హేమ నళిని అన్ని విభాగాల్లో అనుభవం సంపాదించి స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటు జీజీహెచ్‌కు కూడా ఉత్తమ సేవలు అందించారని ప్రశంసించారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.ఇతర కార్యక్రమాల నేపథ్యంలో అడిషనల్ డీఎంఈలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పిటల్ సూపరిండెంట్ డా. కె. చిట్టి నరసమ్మ, డా. వెంకటేశ్వర్లు ముందుగా వచ్చి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్, వైద్యులు, ప్రొఫెసర్లు, నర్సింగ్ సిబ్బంది, ఏపీజీడీఏ సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి

**బ్లాక్ స్పాట్స్ వద్ద భద్రతా ఏర్పాట్లు వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 31)**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో తిరిగి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించిన ప్రాంతాల్లో బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక సైన్ బోర్డులు త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆర్ & బి, నేషనల్ హైవే అధికారులకు సూచించారు.పెద్దపాడు నుంచి హైదరాబాద్ నేషనల్ హైవేను కలుపుతూ ప్రతిపాదించిన ఔటర్ రింగ్ రోడ్ పనులను ప్రతిపాదనలు అందిన వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఉల్లిందకొండ వద్ద పిస్తా హౌస్ నుంచి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు, అలాగే నన్నూరు టోల్ గేట్ వద్ద ఇల్యూమినేషన్ పనులు తక్షణమే పూర్తి




చేయాలని ఆదేశించారు.
హైవే మధ్యలో ఓపెన్‌గా ఉన్న మీడియన్స్‌ను మూసివేయాలని, రోడ్లపై గుంతలను పూడ్చే పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నేషనల్ హైవే మార్గాల్లో మీడియన్స్ నిర్వహణను క్రమబద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ,



పిస్తా హౌస్ నుంచి చిన్నటేకూరు వరకు, నన్నూరు టోల్ గేట్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. హైవే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, వాటికి ప్రతిబింబించే పెయింటింగ్ వేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డీటీసీ శాంతకుమారి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు పదార్థాలపై ఉక్కుపాదం వేయాలి

**రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం - విద్యాసంస్థలు, ఆర్టీసీపై ప్రత్యేక నిఘా**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 31)**
కర్నూలు జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను కట్టుదిట్టంగా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (ఎన్‌కార్డ్) సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో "సే నో టు డ్రగ్స్" పోస్టర్లను ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించిన కలెక్టర్, విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన నిఘా అవసరమని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల ద్వారా మత్తు పదార్థాల రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నగరంలోని చీకటి ప్రదేశాల్లో బెంచీలు ఏర్పాటు చేసి, మెరుగైన లైటింగ్, పెయింటింగ్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా అవి సురక్షిత ప్రాంతాలుగా మారేలా చూడాలన్నారు.



ఎక్కడైనా గంజాయి వినియోగం లేదా విక్రయం జరుగుతున్నట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలల్లో మత్తు పదార్థాలపై అవగాహన బోర్డులు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని, గంజాయికి దూరంగా



ఉండాలని, సమాచారం ఉంటే 1972 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపే బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు.
ఈ సమావేశంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డీఈఓ సుధాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మస్థలం 'సేవాగడ్' మాత్రమే

## తిరుగులేని చారిత్రక ఆధారాలతో





**గుత్తి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ పరిధిలోని బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక విప్లవకారుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మస్థలంపై ఉన్న సందిగ్ధతలకు తెరదించుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, గుత్తి సమీపంలోని 'సేవాగడ్' (రామగుండం తాండా) మాత్రమే ఆయన అసలైన జన్మస్థలమని 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్' ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో చారిత్రక, భౌగోళిక మరియు శాస్త్రీయ ఆధారాలను వారు బహిర్గతం చేశారు.
ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మరియు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కొర్రా జగన్నాథరావు మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ జన్మస్థలం గురించి ఎటువంటి వివాదాలకు తావులేదని, వివిధ మూలాల ద్వారా సేకరించిన ఆధారాలు దీన్ని నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు.జానపద గీతాలు (లోక్ గీత్): బంజారా సంప్రదాయ మౌఖిక కథల్లో 'గుత్తి-బళ్లారి,కాళోకుండో', 'చంద్రాయణ గుట్ట గొల్లలదొడ్డి' వంటి పదాలు సేవాలాల్ మహారాజ్ జన్మస్థలాన్ని స్పష్టంగా సూచిస్తున్నాయి.సేవాలాల్ మహారాజ్ 7వ తరం వారసులు డాక్టర్ రామారావు మహారాజ్ తన సంత్ సేవాదాస్ లీలామృత్ గ్రంథంలో మరియు 2009 బహిరంగ సభలో గుత్తి సమీపంలోని గొల్లలదొడ్డి (సేవాగడ్) ప్రదేశమే జన్మస్థలమని స్వయంగా ప్రకటించారు.అఖిల భారత బంజారా సేవా సంఘ్ ( ఏ ఐ బి ఎస్ ఎస్ ) 1973లో ఏర్పాటు చేసిన కమిటీ మరియు 2001లో చేసిన అధికారిక ప్రకటన ద్వారా సేవాగడ్‌ను జన్మస్థలంగా గుర్తించింది.సేవాలాల్ మహారాజ్ నివసించిన 'బావన్బరాడ్' (52 కొండలు), పవిత్రమైన 'కాళోకుండో', 'దుధియాకుండో' కోనేరులు, మరియు సేవాలాల్ మహారాజ్ బొడ్డుతాడు పాతిపెట్టిన పవిత్ర స్థలం నేటికీ సేవాగడ్‌లో సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి.
చారిత్రక వాస్తవాలు ఇలా ఉండగా, జన్మస్థలం గురించి గందరగోళం సృష్టించడం సరికాదని ట్రస్ట్ సభ్యులు కోరారు. సేవాలాల్ మహారాజ్ పర్యటించిన అన్ని ప్రాంతాలను గౌరవిస్తూనే, సేవాగడ్ విశిష్టతను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోకొర్రా జగన్నాథరావు, ఐపీస్ (రిటైర్డ్) అధ్యక్షులు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, సేవాగడ్.పి.ఎల్. రవీంద్ర నాయక్ (రిటైర్డ్ ఎస్పీ) వర్కింగ్ ప్రెసిడెంట్.
స్వామీజీ రాజేంద్రప్రసాద్ సేవ మాల గురూజీ, టెంపుల్ కమిటీ.ఠాగూర్ నాయక్ (రిటైర్డ్ జేడీ, అగ్రికల్చర్) కమిటీ మెంబర్.నిమ్బియా నాయక్ (న్యాయవాది, దావణగెరె, కర్ణాటక) కమిటీ మెంబర్.డాక్టర్ శ్రీరాములు నాయక్ ట్రస్ట్ మెంబర్ స్థానిక బంజారా నాయకులు, ధార్మిక వేత్తలు, సేవాలాల్ మహారాజ్ భక్తులు మరియు సేవాగడ్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గ్యాస్ కొరత ఉందంటూ అసత్య ప్రచారం చేస్తున్న వారిపై**

# చట్టపరమైన చర్యలు తప్పవు

**-గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్.**



**గుత్తి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్ )**గుతిలో గ్యాస్ కొరత లేకపోయినా ఉదంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారు. గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ మంగళవారం విలేకరుల తో సమావేశం నిర్వహించారు డీఎస్పీ మాట్లాడుతూ . గుత్తి మండలం, తొండపాడు గ్రామం, చెందిన మునగల మహాలక్ష్మి హరిక్రిష్ణ ఆమె తన భర్త, అత్త గుర్రమ్మ మరియు తన ముగ్గురు పిల్లలతో పాటు నివాసం ఉంటూ, కూలిపనులు చేస్తుంది. ఆమె అత్త గుర్రమ్మ పేరుమీద గ్యాస్ కనెక్షన్ వున్నది. అయితే సదరు గ్యాస్ కనెక్షన్ ను రెన్యూవల్ చేసుకోలేదు మరియు గత మూడు నెలల నుండి గ్యాస్ ను బుక్ చేయమని తన భర్త కు చెప్పినా గ్యాస్ బుక్ చేయలేదని భార్యాభర్తలు గొడవపడి మనస్థాపం తో మహాలక్ష్మి పినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. అయితే ఈ విషయాన్ని కొంతమంది కావాలనే ప్రస్తుతం జరుగుచున్న పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ కొరతంటూ ముడిపెట్టి అసత్య ప్రచారం చేస్తున్నారు.గత మూడు వారాల్లో సుమారు 19 వేల సిలిండర్లు పంపిణీ చేసిన గుత్తి గ్యాస్ ఏజెన్సీలు.ప్రస్తుతం గుత్తి నందు ఎలాంటి గ్యాస్ కొరత లేదు.మునగల మహాలక్ష్మి కి రెవెన్యూ సిబ్బంది గ్యాస్ బుక్ చేయించి తక్షణమే గ్యాస్ పంపిణీ చేయడమైంది.గ్యాస్ సిలిండర్ తీసుకురమ్మని మూడు నెలలుగా చెబుతున్నా భర్త పెడచెవిన పెట్టడం వల్లనే ఆ వివాహిత బాధపడి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.అయితే... కొందరు కావాలనే గుత్తి లో గ్యాస్ కొరత ఉందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా సమాజంలో ఆందోళనలు తలెత్తేలా అసత్య ప్రచారం చేస్తే చర్యలు తప్పవని గుంతకల్లు డీస్పీ . శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో గుత్తి ఇన్స్పెక్టర్ ఎం .రామారావు , గుత్తి సబ్-ఇన్స్పెక్టర్ కే .సురేష్ గుత్తి సి ఎస్ డి టి సురేఖ పాల్గొన్నారు.

# ఆర్‌డీటీ సేవలు కలకాలం కొనసాగాలి

**విన్సెంట్ ఫెర్రర్ ఆశయాల బాటలో మంచ్ ఫెర్రర్ సేవలు అభినందనీయం**

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**అనంతపురం సంక్షేమం, మార్చి 31, (రిపబ్లిక్ న్యూస్):**
గ్రామీణ పేదల అభివృద్ధి కోసం దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆర్‌డీటీ సంస్థ సేవలు కలకాలం కొనసాగాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఆర్‌డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏ అనుమతిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించిన సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఆర్‌డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్, మహిళా సాధికారత అధ్యక్షులు విశాల ఫెర్రర్‌లను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

**గ్రామీణ అభివృద్ధికి సంస్థ చేసిన సేవలు విశేషం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మహనీయుడు కీర్తిశేషులు విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగిస్తూ మంచో ఫెర్రర్ సేవలను విస్తరిస్తున్నారని ప్రశంసించారు. వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్‌డీటీ సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అమోఘమని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యాభివృద్ధి, మహిళా సాధికారత, ఉపాధి అవకాశాల కల్పన, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో సంస్థ చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు. అలాగే కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ ఆర్‌డీటీ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం అభినందనీయమని, జిల్లా ప్రజల తరపున సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికి ఆర్‌డీటీ సంస్థ మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల కన్వీనర్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు శ్రీధర్ బాబు, జిసి బాబు, రమణ క్యాటరింగ్స్ యజమాని కొప్పల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# పాలకులలో చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు క్యాన్సిల్ చేయండి

## ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య.

**ఓబులవారిపల్లి మార్చి 31 రిపబ్లిక్ న్యూస్.**

ఈ దేశంలో పుట్టి పెరిగిన షెడ్యూల్డ్ కులాల వారు క్రైస్తవులుగా, దళిత క్రైస్తవులుగా మారిన వారి పట్ల

ఇటీవల సుప్రీంకోర్టు అమానుషంగా, దౌర్జన్యంగా, దుర్మార్గంగా, ఎస్సి హోదాను దళిత క్రైస్తవులకు లేకుండా క్యాన్సల్ చస్తూ ఇచ్చిన తీర్పు దుర్మార్గమని సందర్భంగా ఆయన అన్నారు, దళితులుగా పుట్టడం నేరమా? దళిత క్రైస్తవులుగా మారడం నేరమా,? సామాజిక మానసిక పరిస్థితులకు అనుగుణంగా సమ సమాజ స్థాపనలో అగ్రకులాల ఆధిపత్యం అనగారిన వర్గాల కు శాపంగా పరిణమించిన ఎస్సీ హోదా దళిత క్రైస్తవులకు లేకుండా కుట్రపూరితముగా భారతీయ జనతా పార్టీ చేస్తున్న కుట్రలో భాగమే ఎస్సీ హోదా రద్దు అని శాంతయ్య బిజెపిని దుయపడ్డారు, నీతి నిజాయితీగా హిందూ జాతి పట్ల నిజాయితీగా నడుచుకొనే భారతీయ జనతా పార్టీ అనాదిగా కుల రక్కసి కోరల్లో నలిగిపోతున్న,! నచ్చిన మతాన్ని స్వీకరించి మానసిక సాంస్కృతిక సంతోషంతో సాగాలని క్రైస్తవం స్వీకరించిన దళితులని మానసికంగా గొంతు కోయడం నేరమని ఈ విషయంలో సుప్రీంకోర్టు పునరాలోచించి దళిత క్రైస్తవుల పట్ల సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టును విన్నవించడం జరుగుతోందని శాంతయ్య సందర్భంగా సుప్రీంకోర్టు ను రిక్వెస్ట్ చేశారు. క్రైస్తవమంటే మతం కాదని అదొక మానసిక సామాజిక ధర్మమని ఆ ధర్మాన్ని ఎవరైనా స్వీకరించవచ్చని ఆ ధర్మమార్గనా ఎవరైనా నడవవచ్చని ఇందులో కులము,,మతము ఏమీ లేదని ఆయన తెలియజేశరు,

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, దళిత క్రైస్తవుల విషయములో సుప్రీంకోర్టు తీర్పు విరుద్ధమన్నారు, దీనిని మేము వ్యతిరేకిస్తున్నమ్మన్నారు ఈ దేశంలో పార్లమెంట్ కు, పాలకులకు రాష్ట్రపతులకు, చిత్తశుద్ధి ఉంటే మొదట కుల వ్యవస్థ రద్దు చేయండి, లేనిపక్షంలో ఈ తీర్పు రాజ్యాంగ విరుద్ధం, బ్రాహ్మణ, కమ్మ, కాపు, రెడ్డి కులస్తులు క్రైస్తవం , స్వీకరిస్తే మారని కులం, కేవలం దళితులు క్రైస్తవం స్వీకరిస్తే మాత్రం కులం వర్తిస్తుందా,! ఈ తీర్పు ఆర్టికల్, 14,15,25, కు విరుద్ధం, అని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వు వల్లే ఈ కుట్ర, దళిత హిందువులకు ఎస్సి హోదా విషయములో, 1956 లో 1990, లో, రాజ్యాంగ సవరణ చేసి ఎస్సి హోదాలో సిక్కు మతస్తులు, బౌద్ధ మతస్తులు,



రాహుల్ గాంధీ తో ఉన్న శాంతయ్య



కలుపుతూ సవరించారు, ఇప్పుడు దళిత క్రైస్తవుల కోసం ఎందుకు సవరించరాదు, క్రైస్తవ మతం తరుపున, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల కాలంలో క్రైస్తవ మైనార్టీల తరుపున ఆనాడు బ్రాహ్మణ ముఖర్జీ,, ఇతర అగ్రవర్ణాల వారు మోసం చేశారు, అసలు రామాలయాలలో బ్రాహ్మణులు పూజలు చేయడం మొదట రద్దు చేయాలని మా డిమాండ్, రాముడు సైన్యం అయిన వానరులు గిరిజనులు, వారిని నడిపించిన జామవంతుడు మాదిగ కదా, మాదిగ గిరిజనులను జాంబవంతుడు మాదిగ కదా, మాదిగ గిరిజనులను సహాయముతో యుద్ధములో గెలిచిన రాముడు తిరిగి రా జై, అయోధ్యలో దేవుడిగా కొలవడానికి అర్హుడు అయితే ఆ విషయములో, ఏమి సంబంధము లేని బ్రాహ్మణులు పూజారులుగా ఎన్నుకున్నారు, బ్రాహ్మణ పూజ వ్యవస్థ రద్దు కావాల్సిందే, యాదవుడైన కృష్ణుడికి సంబంధము లేని బ్రాహ్మణులు ఆయనతో ఏమి సంబంధం, కృష్ణుడికి ఏనీమీదో , భార్య అరుంధతి మా ఆడబిడ్డ,, ప్రార్ధనలకు పరిమితం చేసిన, పోరాటాలకు దూరం చేసిన అగ్రవర్ణాల షదర్ల, పాస్టర్ల కుట్ర నుండి దళిత క్రైస్తవుల పోరాటాలకు సిద్ధమైతే బాగుంటుంది అని రాష్ట్ర నాయకులు శాంతయ్య తెలిపారు, ఈ తెలుగు నేలపై క్రైస్తవ పాస్టర్లుగా పేరు సంపాదించుకున్న బోధకుల పేర్లు,1 బ్రదర్ అనిల్ కుమార్, బ్రాహ్మ,2, సతీష్ కుమార్ ఓసి, కాపు, 3, జాన్ వెస్లీ, కాపు, 4 కేఏ పాల్, కాపు, 5, బ్రదర్ విజయ పాల్, రెడ్డి, 6, జయప్రకాశ్ పాల్, బ్రాహ్మణ, 7,సాయి కిషోర్, కమ్మ, 8, స్టీఫెన్ పాల్, బ్రాహ్మణ, 9, సోల్ రాజు, చాకలి, ఈ అగ్రవర్ణలా హాస్టల్ లో ఎందుకు నోరు మూసుకున్నారు, ఈ ప్రపంచంలో డాక్టర్ అంబేద్కర్ పోరాట పటిమ, ఒక చేతిలో బైబిల్ మరో చేతితో పోరాటాలు చేసిన విషయం సాధించిన నిజమైన క్రైస్తవులారా, మార్టిన్ లూథర్ సింగ్, నెల్సన్ మండేలా స్ఫూర్తితో దక్షిణాది క్రైస్తవులు పోరాటాలకు ముందుకు రావాలని, పంజాబ్, సిక్కులు, మహారాష్ట్ర బౌద్ధుల కోసం సవరించిన రాష్ట్రపతి ఉత్తర్వులు మొత్తం దేశంలో ఉన్న దళిత క్రైస్తవుల కోసం ఎందుకు సవరించరు, దళితులు మాత్రమే క్రైస్తవ మతం పుచ్చుకుంటే వారు దళితులు కాదంటున్న ఎస్సీ యాక్ట్ తీసేస్తా రా, మేము ఏమి తినాలో ఏమి కట్టుకోవాలి మీరు నిర్మిస్తారా అది రాజ్యాంగ విరుద్ధం కాదా, మత స్వేచ్ఛ లేదు మతం మంచిదని బోధించిన అగ్ర కులాలే వారే కదా , అంబేద్కర్ ప్రపంచ మేధావి అని అగ్రవర్ణాలు కొనియాడుతారు కానీ, ఆయన రాసిన రాజ్యాంగానికి విలువ ఇవ్వాలి కదా, ఇదంతా కేంద్ర ప్రభుత్వ0 బిజెపి, కుట్రని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాందయ్య తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు మతం అనేది ఒక రోగం అని పదిమంది మానసికంగా శాంతియుతంగా నడిచే, సామాజిక మానసిక ఆనందం మతం సుప్రీంకోర్టు దళిత క్రైస్తవుల పట్ల సానుకూలంగా తమ తీర్పును పునః సమీక్షించి సనైన నిర్ణయం తీసుకొని దళిత క్రైస్తవులకు ఎస్ సి హోదాను కొనసాగించాలని కోరుతున్నామన్నారు

## ప్రతిభతో ముందంజలో అవుకు మోడల్ స్కూల్ విద్యార్థులు

**అవుకు మార్చి 31( రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మోడల్ స్కూల్స్ అండ్ జూనియర్ కాలేజీలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం 8 కేంద్రాలలో జేఈఈ, నీట్, ఈఏపీ సెట్ ప్రవేశ పరీక్షల కోచింగ్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించబడుతోంది.మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి తాహెరా సుల్తానా గారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా "మిషన్ మోడల్ మైండ్స్" అనే రెసిడెన్షియల్ ప్రోగ్రాం ఏప్రిల్ 1 నుండి 30 వరకు నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఎస్. హేమీమా తెలిపారు.ఈ కోచింగ్ కార్యక్రమానికి ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పించబడింది. అనుభవజ్ఞులైన అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు స్టడీ మెటీరియల్, రోజువారీ పరీక్షలు, వారాంత పరీక్షలు మరియు గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి బైపీసీ విభాగం నుండి డి. పవిత్ర, పి. కీర్తన, వి. అంజలి, బి. సునంద, సి. కీర్తన మరియు ఎంపీసీ విభాగం నుండి చార్విత, శ్రీలక్ష్మి, భార్గవి, షాజహాన్, బి. ధరణి, స్వాతి, సుమిత్ర, సరిత, సుస్మిత, పవిత్ర, శృతి, ఉపేంద్ర, వసంత్ కుమార్, జగదీష్ ఎంపికైనట్లు తెలిపారు.

ఈ కోచింగ్ ప్రోగ్రాం పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుంది. విద్యార్థులకు పోషకాహారం అందించబడుతుంది. ఈ శిక్షణ ద్వారా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం కలుగుతుందని, వారి భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ శ్రీమతి ఎస్. హేమీమా తెలిపారు

## ఓర్వకల్లు మండల గ్రామాల్లో ప్రతి గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

బుధవారంనుండి ఉపాధి పనులు ప్రారంభం విలేకరులందరికీ నమస్కారము రేపటి నుంచి అన్ని గ్రామపంచాయతీలలో పనులు జరగవలెనని ఎంపీడీవో మేడం ఆదేశాలు ఇచ్చి ఉన్నారు ఎంపీడీవో మేడం ఆదేశాల మేరకు ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు అన్ని గ్రామ పంచాయతీలోని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ అలాకేషన్ చేసుకొని మస్టర్లు తీసుకొని సంబంధిత గ్రామపంచాయతీలలో అందరూ రేపటి నుంచి అన్ని గ్రామపంచాయతీలలో పనులు ప్రారంభిస్తారని సమాచారంను తెలియజేస్తున్నాం గ్రామ పంచాయితీ లో పని మొదలు పెట్టేటప్పుడు గ్రామ పెద్దలను నాయకులను ప్రజా ప్రతినిధులను అందరినీ భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యేలాగా చూసుకోవాల్సిందిగా ప్రతి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆదేశాలు ఇవ్వడం అయినది

## ఏసీబీ వలలో గుడిబండ తహసీల్దార్

### రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం



**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 31, శ్రీ సత్య సాయి జిల్లా**

మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలంలోభూమి పరిష్కారం కోసం మండల తహసిల్దార్ శ్రీధర్ఓ రైతు వద్ద రూ.20 వేల రూపాయల లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. అధికారుల వివరాల ప్రకారం : మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలంలో ఓ రైతు భూమి పరిష్కారం కోసం పలుమార్లు కార్యాలయాలు చుట్టూ తిప్పుతూ చివరకు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అనుకున్నదే అదునుగా డబ్బులను రైతు తహసిల్దార్ కు అందజేసే క్రమంలో ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.తహసిల్దార్ శ్రీధర్ గతంలో ఓ.డి. చెరువు, నల్లచెరువు, తలుపుల, పెనుకొండ మండలాల్లో పనిచేశారు. ఆయన పనిచేసిన ప్రాంతాల్లో కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. పెనుకొండలో పనిచేసే సమయంలో అప్పటి మంత్రి ఆగ్రహానికి గురై గుడిబండకు బదిలీ అయినట్లు సమాచారం.రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న సమయంలో ఏసీబీకి దొరకడం మరింత సంచలనంగా మారింది. సర్వీసు కాలమంతా వివాదాలు, అవినీతి ఆరోపణల మధ్య కొనసాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, ఆయన నివాసం, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. అక్రమ ఆస్తులపై కూడా దర్యాప్తు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## తాసిల్దార్ శ్రీధర్ రావును శిక్షించాలి

### కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి- కామ్రేడ్లు డిమాండ్.





**ఓబులవారిపల్లి మార్చి 31 రిపబ్లిక్ న్యూస్.**

ప్రభుత్వ భూ రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ బంజరు భూములను భూకబ్జాదారులకు ప్రభుత్వ భూములను దోచిపెట్టిన అవినీతిపరుడు తాసిల్దార్ శ్రీధర్ రావును విచారణ జరిపించి శాఖా పరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని భారతీయ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గతంలో పెనగలూరు మండలంలో తాసిల్దారుగా పనిచేసిన శ్రీధర్ రావు ప్రస్తుతం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవో గా పని చేస్తున్నారని ఆయన పెనగలూరులో

తాసిల్దారుగా పనిచేసిన కాలంలో భూకబ్జాదారులకు అండగా నిలిచి లంచాలకు ఆశపడి పేదలకు చెందవలసిన భూములను లంచాలు తీసుకుని కబ్జాదారులకు అనువుగా రికార్డులు తారుమారు చేసి బినామీ పేర్లతో ప్రభుత్వ బంజరు భూములను కట్టబెట్టినట్లు కామ్రేడ్లు ఆరోపించారు,కాసుల కోసం కక్కుర్తి పడి రెవెన్యూ రికార్డులను తారు మారు చేసి రికార్డులను మార్చి రెవెన్యూ యంత్రాంగానికి మచ్చ తెచ్చి ప్రభుత్వ బంజరు భూములను భూకబ్జాదారులకు తొత్తుగా మారి రెవెన్యూ రికార్డులను మార్చడం జరిగింది అన్నారు,

వెంటనే బోగస్ రికార్డులను రద్దుచేసి ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని జరగబోయే 8 వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద ప్రజలకు డీకేటి పట్టాలు మంజూరు చేయాలని కబ్జా భూమి ని పరిశీలించి పెనగలూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేసి డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది.

ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. మండల పార్టీ కార్యదర్శి గానిగి పెంట ఆదినారాయణ మాట్లాడుతూ సదురు మండలంలో వెలకచర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 723 నుండి 946 నంబర్ వరకు

70 ఎకరాలు భూమిని సదరు గ్రామంలో ఉన్నటువంటి ఒక్క రాజకీయ నాయకుడు దోచుకునేందుకు రాజకీయ అండదండలతో భూకబ్జాదారుడు బెనామి పేర్లతో ప్రభుత్వ అధికారులను అడ్డుపెట్టుకొని భూమి యొక్క రికార్డులను రాత్రికి రాత్రి తారుమారు చేసి ప్రభుత్వం బంజర భూములను కోట్ల రూపాయలకు అమ్ముకుంటూ దోసుకుంటూ నిరుపేదలైనటువంటి వారికి భూమిని దక్కనివ్వకుండా పేదవారి కడుపు కొడుతున్నారని అన్నారు

ఇప్పుడు ఉన్నటువంటి తాసిల్దార్ రికార్డులను పరిశీలన చేసి సదరు భూముల్లోకి భూకబ్జాదారులను పోనివ్వకుండా 145 సెక్షన్ అమల చేసి పెనగలూరు మండల ఎస్సై గారికి పంపించినా కూడా ఇంతవరకు భూ కబ్జాదాలపై ఇటువంటి విచారణ జరపకుండా చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఉండడం అనేది ప్రజలకు అర్థంకాని పరిస్థితి ఇప్పటికైనా ఎస్ ఐ వెంటనే స్పందించి ప్రభుత్వం భూమి రికార్డులు తారుమారు చేసిన వారిపై కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకొని వాళ్లను శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ లేనిపక్షంలో సదరు భూమిలో ఎర్రజెండాల పాతి భూ పోరాటాల ద్వారా పేద ప్రజలకు మేమే పంచి పెడతామని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ సహకార దర్శి లక్ష్మీనారాయణ. కార్యవర్గ సభ్యులు శంకరయ్య. డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి శివశంకర్. ఓబయ్య. వి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## భార్య పుట్టింటి నుంచి తెచ్చిన ఆస్తిపై భర్తకు హక్కులుండవు

**అమరావతి :** తల్లిదండ్రుల నుంచి హిందూ మహిళకు లభించిన ఆస్తిపై ఆమె భర్తకు హక్కు ఉండదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆమెకు పిల్లలు పుట్టకపోతే, ఆ ఆస్తిపై భర్తకు ఏ విధమైన హక్కులు ఉండవని తేల్చింది. సదరు మహిళ సంతానం లేకుండానే మృతి చెందితే ఆ ఆస్తి ఆమె తండ్రి వారసులకే చెందుతుందని స్పష్టం చేసింది. తన సోదరి శ్రీవిరిత మృతి చెందినందున ఆమెకు నాయనమ్మ నుంచి లభించిన భూమికి చెందిన వ్యవహారంలో రెవెన్యూ రికార్డుల్లో తన పేరు నమోదు చేయాలంటూ దేవిక మానస వేసిన అప్పీల్ పిటిషన్‌ను అనుమతిస్తూ ఆర్‌డిఓ ఇచ్చిన ఉత్తర్వులు చట్టబద్ధమేనని తేల్చింది. ఆర్‌డిఓ ఉత్తర్వులను జాయింట్ కలెక్టరు రద్దు చేయడాన్ని కొట్టివేసింది. రికార్డుల్లో దేవిక మానస పేరును నమోదు చేయాలని జస్టిస్ తర్లాడ రాజశేఖర్ కీలక తీర్పు చెప్పారు. అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పెంటకోట గ్రామస్తురాలు చిక్కాల వెంకాయమ్మ తన కొడుకు కూతురు (మనుమరాలు) శ్రీవిరితకు 2002 ఏడాదిలో 1.50 ఎకరాల భూమిని గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చారు. ఇందుకనుగుణంగా రెవెన్యూ రికార్డుల్లో కూడా నమోదయ్యాయి. శ్రీవిరిత 2005లో మరణించడంతో వెంకాయమ్మ గిఫ్ట్ డీడ్‌ను 2007లో రద్దు చేశారు. ఆ భూమిని మరో మనుమ రాలు దేవిక మానసకు గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చాక వెంకా యమ్మ 2012లో మరణించారు. రెవెన్యూ రికార్డుల్లో తన పేరు నమోదు చేయాలని దేవిక తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు శ్రీవిరిత భర్త బదిరెడ్డి నాగ వీర వెంకట శ్రీరామ దొర అభ్యంత రాన్ని లేవనెత్తారు. తన భార్య ఆస్తిపై తనకే హక్కులు ఉంటాయన్న శ్రీరామ దొర వాదనను తహశీల్దార్ ఆమోదించారు. ఈ ఉత్తర్వులను దేవిక ఆర్‌డిఓ వద్ద సవాల్ చేశారు. రెవెన్యూ రికార్డుల్లో దేవిక పేరు నమోదు చేయాలని ఆర్‌డిఓ 2017లో ఇచ్చిన ఉత్తర్వులను శ్రీరామ దొర.. జాయింట్ కలెక్టరు వద్ద సవాల్ చేశారు. ఆర్‌డిఓ ఉత్తర్వులను జాయింట్ కలెక్టరు రద్దు చేస్తూ, గిఫ్ట్ డీడ్‌ను సివిల్ కోర్టులోనే రద్దు చేసుకోవాలని తేల్చారు. జాయింట్ కలెక్టరు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దేవిక, ఆమె తండ్రి చిక్కా ల దత్తాత్రేయ (వెంకాయమ్మ కుమారుడు) 2023లో హైకోర్టులో అప్పీల్ చేశారు. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 15 (2) (ఏ)కి విరుద్ధం గా జాయిం ట్ కలెక్టరు ఉత్తర్వులు ఉన్నాయని హైకోర్టు తేల్చింది. జెసి ఉత్తర్వులను రద్దు చేసింది. దేవిక పేరును రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని తీర్పు చెప్పింది.



# జిల్లాలో పరిశ్రమలకు ఊతం

## - రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం

### 12 పరిశ్రమల యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, బ్యూరో మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** ఉత్పాదన, సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఈపిసి) సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డి ఆర్ డి ఏ పి డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 868 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 22 దరఖాస్తులను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ.97.08 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. జిల్లాలో నూతనంగా ఆమోదం పొందిన 19 ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర అవగాహన కలిగి, భూసంబంధిత సమస్యలు, నీటి వనరులకు సంబంధించిన అడ్డంకులు వంటి అంశాలను విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎన్ ఈ డి సి ఏ పి తో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాజెక్టులో ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే జాయింట్ కలెక్టర్‌కు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని 44 విభాగాల్లో 12 విభాగాల పనితీరు నిరుత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో, వాటి పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 260 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తయినట్లు వెల్లడైందని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. శిక్షణ కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందాల్సిన టూల్ కిట్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 3,662 మందికి శిక్షణ పూర్తవగా, సుమారు 7,000 మందికి పైగా అభ్యర్థులు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోబ్లర్ (చెప్పులు కుట్టే వారు), గోల్డ్‌స్మిత్ (బంగారు పనివారు) విభాగాలకు మాత్రమే రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పనిచేసిన 9 ప్రైవేట్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర నివేదికను 3 రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం ఎంఎస్‌ఎంఈల సంఖ్య, మండల వారీగా ఎంఎస్‌ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, ఆన్‌లైన్ రిపోర్టులు మరియు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## విపత్తు నివారణకు పకడ్బందీ చర్యలు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, బ్యూరోమార్చి 31 రిపబ్లిక్ న్యూస్** విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధతతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2026 సంవత్సరపు మొదటి విడత విపత్తు నిర్వహణపై నిర్వహించిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంకతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏర్పడే కరువు పరిస్థితులు కూడా విపత్తులలో భాగమేనని పేర్కొన్నారు. విపత్తు సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తు ప్రణాళిక మరియు సన్నద్ధత అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో పంటలను ఎలా రక్షించుకోవాలో రైతులకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని, భూగర్భ జలాల లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని హార్టికల్చర్ మల్చింగ్ వంటి పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. పంట నష్టం సంభవించిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెల వద్ద ఎలాంటి లీకేజీలు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేసవికాలంలో అగ్నిప్రమాదాల ప్రమాదం ఎక్కువగా ఉండే నేపథ్యంలో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే మూడు నెలల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే పనులు, పూడికతీత వంటి పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. చెరువుల కట్టల్లో ఏర్పడిన గండ్లు, ఇతర నష్టాలను తక్షణమే మరమ్మత్తు చేయాలని, రోడ్లు మరియు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖలు అవసరమైన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించి, విపత్తుల సమయంలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడం అధికారుల ముఖ్య బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఏప్రిల్, మే, జూన్ నెలల్లోనే చెరువుల కట్టలను బలోపేతం చేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గతంలో కొన్ని విపత్తుల సందర్భాల్లో అధికారుల స్పందన తగిన స్థాయిలో లేకపోవడం గమనించామని, అవగాహన లోపం మరియు సమన్వయాభావం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. జల్కనూరు ట్యాంక్ ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, సమాచారం అందినా సమయానికి స్పందించలేదని పేర్కొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయండి

### జిల్లా స్కిల్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, బ్యూరోమార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో భాగంగా జిల్లా స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ మహబూబ్ బాషా, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న స్కిల్ హబ్‌లు, జాబ్ మేళాల నిర్వహణ, వాటి ప్రగతి వంటి అంశాలను సమీక్షించారు. ముఖ్యంగా పీ ఎం విశ్వకర్మ, సీడాప్ (సి ఈ డి ఏ పి), ఇతర స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాల అమలు స్థితిని సమీక్షించారు. జిల్లాలో జరుగుతున్న అన్ని శిక్షణ కార్యక్రమాలు ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలనీ, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## భూసమస్యల పరిష్కారంలో నాణ్యత పెంచి ప్రజా సంతృప్తిని మెరుగుపరచాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, బ్యూరోమార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో భూసంబంధిత సమస్యలను నాణ్యతతో, పారదర్శకంగా పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతిలోని భూపరిపాలన ప్రధాన కార్యాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూసంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా నుంచి ఎన్‌ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సర్వే ఏడీ శ్రీరాం మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యల సమగ్ర పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే పరిష్కరించిన భూసంబంధిత అర్జీలపై లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను సేకరించి, వారి సంతృప్తి స్థాయిని అంచనా వేయాలని సూచించారు. ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తమైతే, వాటిని మరింత సమర్థవంతంగా పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న 'రెవెన్యూ క్లినిక్స్' ద్వారా ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలను మెరుగుపరచాలని సూచించారు. అంతకుముందు భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, ఐవిఆర్‌ఎస్ ద్వారా పొందుతున్న ప్రజా స్పందనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన అభిప్రాయాలను విశ్లేషించి సేవల నాణ్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.

# కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం సమతుల్యం

## మంత్రి నిమ్మల రామానాయుడు

### కర్నూలులో 2026-27 బడ్జెట్ ఔట్రీచ్ ప్రారంభం - పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 31)** కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మంగళవారం 202627 బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ మార్చి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంలో కేంద్రం సహకారం కీలకమని అన్నారు. పెన్షన్లు, స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాల కోసం భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టినట్లు, అన్న క్యాంటీన్ల ద్వారా లక్షల మందికి తక్కువ ధరకు భోజనం అందిస్తున్నామని వివరించారు. అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తూ, రాష్ట్రానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

కర్నూలు జిల్లాకు 202627లో ₹2,833 కోట్ల బడ్జెట్ కేటాయించగా, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, రవాణా రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. అదనంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు ₹2,394 కోట్లను కేటాయించినట్లు తెలిపారు.

జిల్లా పరిశ్రమల అభివృద్ధిపై మాట్లాడుతూ, రిలయన్స్, సిగాచి, అగస్త్య సోలార్ వంటి సంస్థల ద్వారా వేలాది ఉద్యోగాలు సృష్టించనున్నామని చెప్పారు. కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంపుతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ జిల్లాలో 52 శాఖలకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు ₹8,979 కోట్ల పెట్టుబడులతో 38 ప్రాజెక్టులు రానున్నాయని, దాంతో వేలాది ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు.

ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, త్రాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపనపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో నీటి సమస్యల పరిష్కారానికి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సూచించారు.

మొత్తంగా, ఈ బడ్జెట్ ఔట్రీచ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.



# చీకటి ఒప్పందంతో రాయలసీమ ప్రాంత వాసులకు చంద్ర బాబు ద్రోహం..

**- సీఎం చంద్రబాబు చేసిన మోసంపై ఘోషిస్తున్న రాయలసీమ ప్రాంత రైతన్నలు..**

**- తెలంగాణ ప్రయోజనాల కోసం ఏపీ హక్కులను తాకట్టు పెడతారా..**

**- జగన్ కు మంచి పేరు వస్తుందని సీమ ఎత్తుపోతుల పై చంద్రబాబు అక్కసు..**



**ఏపీ బ్యూరో, మార్చి 31 - (రిపబ్లిక్ న్యూస్) -** రాయలసీమకు నీటి హక్కులను, =ా× ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వానికి తలొగ్గి ప్రాజెక్టు పనులను ఆపేసిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. 2020లో ప్రారంభించిన =ా× ప్రాజెక్టుకు అనుమతులు, డీపీఆర్ లేవని, పర్యావరణ అనుమతులు వచ్చాకే చేపట్టాలని కేంద్రం ఆదేశించిందని ప్రభుత్వం అంటుండగా, గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులను నిలిపివేయడం సీమ రైతులకు ద్రోహమని వైయస్ఆర్ సీపీ వాదిస్తోంది. రాయలసీమ అభివృద్ధికి, తాగు/సాగు నీటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రాజెక్టుల పూర్తి చాలా కీలకమని పలువురు వైసీపీ ముఖ్య నేతలు వాదిస్తున్నారు. కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవనాడని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మదనపల్లి పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ రౌండ్ టేబుల్ సమావేశం సజావుగా సాగింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ తాగునీటి సాగునీటి భవిష్యత్తు కార్యచరణపై సమావేశంలో పలువురు వైసీపీ ముఖ్య శ్రేణులు గళం విప్పారు. ఈ కార్యక్రమానికి వైసీపీ అతిరథ మహారథులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిరథ మహారథులను ఘన స్వాగతం పలికారు. ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ ప్రాంతం నినాదాలతో మార్మోగింది. తొలుత కార్యక్రమం నిర్వహణకు ముందు దివంగత స్వర్గీయ ముఖ్యమంత్రి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజా దైవం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలన చూస్తుంటే పూర్తిగా రైతులను నట్టేట ముంచే విధంగా పాలన కొనసాగుతా వుందని తాగునీరు, సాగునీరుకు పూర్తిగా చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో రైతులకు అనుగుణంగా పాలన సాగలేదని రైతుల పట్ల వ్యతిరేక పాలన కొనసాగుతా ఉందని మండిపడ్డారు. భవిష్యత్‌లో రాయలసీమకు సాగునీరు, తాగునీరు తీవ్ర ఇబ్బందులు రాబోతున్నాయని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టు లోకి నీళ్లు రావడమే కష్టంగా ఉంది. కర్ణాటక రాష్ట్రం లో 1996 ఆలమట్టి రిజర్వాయర్‌గా ప్రారంభమై 200 టీఎంసీ వరద నీరు నిల్వ స్థాయికి చేరింది. అప్పర్ భద్ర, తుంగ భద్ర నీళు ౖ 30 టీఎంసీ నిల్వ చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి లక్ష ఎకరాలు ఇచ్చిన ఘనత ఈ ప్రాంత రైతుల దన్నారు. రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని సాకే శైలజా నాథ్ విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నీళ్లు తీసుకుని వ్యవసాయం అంటే గిట్టని చంద్రబాబు రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నాడని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిలుపుదల చేస్తూ, శిష్యుడు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి తాకట్టు పెట్టాడని ఘాటు విమర్శలు చేశారు. 90 శాతం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి అయ్యాయని 840 అడుగులు దగ్గర పోతిరెడ్డిపాడు వద్ద కృష్ణా నది నుండి నీళ్లు వస్తాయని పోతిరెడ్డిపాడు లిఫ్ట్ ఇరిగేషన్ వెంటనే పూర్తి చేయాలని రాయలసీమకు నీళ్లు ఇవ్వడం చంద్రబాబుకు ఇష్టం ఉండదన్నారు. వైయస్ఆర్‌సీపీ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తుందన్నారు. పోలవరం ఎడమ పనులు పూర్తి చేయకుండా సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్రకు ఆన్యాయం చేస్తున్నారని 15 వేల కోట్లు ఖర్చు చేస్తే రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి అవుతాయని అమరావతిలో వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడు. హంద్రీనీవా ప్రాజెక్టులో కాలువలు ఎత్తు తగ్గించాడు. రాయలసీమ నుంచి కర్నూలు హైకోర్టు తీసుకుపోయారని సాకే శైలజనాథ్ దుయ్యబట్టారు. ఎయిమ్స్ ను తరలించుకు పోయారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పూర్తి చేయాలని సాకే శైలజనాథ్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సాగు నీరంటే పట్టింపు లేదని, వ్యవసాయం అంటే దండగన్న భావనలో సీఎం చంద్రబాబు ఉన్నారన్నారని విమర్శలు గుప్పించారు. స్వప్రయోజనాలు తప్ప రైతాంగానికి మేలు చేసే ప్రజా సమస్యలపై మాట్లాడలేని స్థితిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల కోసం, కృష్ణా పరివాహక ప్రాంత ప్రయోజనాల కోసం వైయస్ఆర్ సీపీ తీవ్ర పోరాటం చేస్తున్నా కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. తమ భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసే రాయలసీమ వ్యతిరేక నిర్ణయాలను సహించబోమని, కలిసి వచ్చే పార్టీలతో పోరాటం చేస్తామని, పార్టీలకు అతీతంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర వైసీపీ పార్టీ కోఆర్డినేటర్ శైలజానాథ్, జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నిస్సార్ అహ్మద్, చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ తిప్పారెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు నరేష్ కుమార్ రెడ్డి, ఇక్బాల్ అహ్మద్, మదనపల్లి నాయకులు జింకా చలపతి, షమీమ్ అస్లాం, మదనపల్లి నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మస్తాన్, సీనియర్ నాయకులు మయూరి రఘునాథ్ రెడ్డి, జడ్పీటీసీ ఉదయ్, వలసపల్లి రవి చంద్రారెడ్డి, యువ నాయకులు హర్ష వర్ధన్ రెడ్డి, బీరంగి రేవతి, మదనపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తనుజా రెడ్డి, నాగమణి, రాయలసీమ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# హర్మ్యూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

**ఇక్కడి నుంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్ -ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్**

**టెహ్రాన్,మార్చి 31( రిపబ్లిక్ న్యూస్)**

చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మ్యూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మ్యూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది.



కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మ్యూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

## ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు

**హైదరాబాద్,మార్చి 31( రిపబ్లిక్ న్యూస్)**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ



అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 31( రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

-----

# 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి

## హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర

## సమీక్షించిన వివిధ శాఖల అధికారులు

**హైదరాబాద్,మార్చి 31( రిపబ్లిక్ న్యూస్)**ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళు ్లగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మన్ ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ



రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, వీహెచ్‌పీ / భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అఫ్జల్ గంజ్ మీదుగా తాడ్ బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల నాయకులు పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని, ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను, అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణేశ్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

# పాతబస్తీలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ

## దాడిచేసి సీజ్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 31( రిపబ్లిక్ న్యూస్)**

నగరంలో కలుషిత ఆహార పదార్థాల తయారీపై పోలీసులు మరోసారి కఠిన చర్యలు తీసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటెదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నాసిరకం అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్న కేంద్రంపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్ , హెచ్-ఫాస్ట్ బృందం సంయుక్తంగా ఆకస్మిక దాడి నిర్వహించింది. పక్కా సమాచారంతో



పోలీసులు ఐడీఏలోని తయారీ సంస్థ పై దాడి చేశారు. ఈ సందర్భంగా హసన్ అలీ రూపానీ (55) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అబిడ్స్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. తనిఖీల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంలో తీవ్ర అపరిశుభ్ర పరిస్థితులు వెలుగుచూశాయి. ప్లాస్టిక్ డబ్బాల్లో, పరిశుభ్రతకు విరుద్ధంగా పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యత లేని అల్లం, వెల్లుల్లి తొక్కలను ఉపయోగించి పేస్ట్ తయారు చేస్తున్నట్లు వెల్లడైంది. పేస్ట్ తయారీలో ఎసిటిక్ యాసిడ్, గమ్ పౌడర్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. తయారు చేసిన పేస్ట్‌ను బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేయడంతో దుమ్ము, ఈగలు వాలినట్లు పోలీసులు తెలిపారు. ఈ పేస్ట్‌ను హోల్‌సేల్ కిరాణా దుకాణాలు, క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో నిందితుడు చెలగాటం ఆడుతున్నాడని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ లేకుండానే లాభాపేక్షతో ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. దాడిలో సుమారు రూ.22 లక్షల విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 4,032 కిలోల అల్లం-వెల్లుల్లి పేస్ట్, 6,000 కిలోల నాసిరకం వెల్లుల్లి, 210 కిలోల నాసిరకం అల్లం, వెల్లుల్లి పొట్టు సంచులు, 250 కిలోల ఉప్పు, ఎసిటిక్ యాసిడ్, గ్జాంతమ్ గమ్ పౌడర్, 5 గ్రైండింగ్ యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుడిని, స్వాధీనం చేసిన సామగ్రిని తదుపరి విచారణ కోసం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

# ప్రాణాలు పోతేనే.. పట్టించుకుంటా...రా




## ట్రాన్స్ఫార్మర్లకు “కంచె” వేయకుండా “నిర్లక్ష్యం” వహిస్తారా

### గుట్టుచప్పుడు కాకుండా ముడుపులు కాజేస్తున్న వైనం

### విద్యుత్ శాఖలో అధికారులు అలసత్వం

### ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే అందుకు కారణం



**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 31, ఉమ్మడి అనంతపురం జిల్లా**
నగరంలోని సప్తగిరి సర్కిల్ పరిధిలో ఉన్న నితిన్ కాంప్లెక్స్ పక్కన 63 కెవి ట్రాన్స్ఫార్మర్, సౌమ్య లాడ్జి ముందున్న 100 కెవి ట్రాన్స్ఫార్మర్, మేడ పెట్రోల్ బంక్ పక్కన 63 కెవి ట్రాన్స్ఫార్మర్లు ప్రధాన రహదారిలో ప్రమాదకరంగానే ఉన్నాయి. అర్తులు నెల మీద ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులు, పాదచారులు వారితో పాటు మూగ జీవాలు కూడా ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.వీటిని విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉన్నా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు.అయినప్పటికీ విద్యుత్ అధికారులలో ఏమాత్రం చలనం లేదు.

### రహదారులలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు

సిబ్బంది, ఏఈ అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా ఎవరి విధులను వారు ఇష్ట సారంగా కొనసాగిస్తున్నారు. దీంతో నగరంలో విద్యుత్ సమస్య అధికంగానే ఉందని చెప్పవచ్చు. ఫీల్డ్ లెవల్లో పనిచేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక విద్యుత్ సమస్యలు సంభవించడంతో నగర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా ప్రధాన రహదారులలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె వేయాల్సి అధికారులు వినియోదారులతో లాలూచీ పడడంతో కంచె వేయాల్సి ఉన్నా.. పట్టించుకోవడం గమనార్హం. విద్యుత్ అధికారులు వినియోగదారులతో ముడుపులు తీసుకొని... పబ్బం గడుపుతున్నారు. దీంతో నగరంలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వీటన్నిటికీ కూడా విద్యుత్ శాఖ అధికారులదే బాధ్యత.

**షాక్ కు గురై దీర్ఘకాలికంగా కోలుకోలేని వారెందరో**

ప్రమాదవశాత్తు పాదచారులు, పశువులు మరణిస్తే అధికారులు ఏమాత్రం జవాబుదారీగా ఉండరు అనేది జగమెరిగిన సత్యం. విధి నిర్వహణలో అలసరత్వం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఏఈ అధికారులపై విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకపోవడం గమనార్హం.

దీంతో నగర ప్రజలు ప్రాణాలు కోల్పోవడమే...కాకుండా విద్యుత్ షాక్ కు గురవడం వల్ల తీవ్ర గాయాల పాలై దీర్ఘకాలికంగా కోలుకోలేని వారెందరో.. దీంతో ఆ కుటుంబాలు రోడ్డున పడి జీవితాంతం కోలుకోలేని పరిస్థితిలో ఉన్నా.... విద్యుత్ శాఖ నుంచి వారికి ప్రమాద బీమా అందకపోవడం వల్ల వారు చీకటి బ్రతుకుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమాదాలకు గురైన తర్వాత విద్యుత్ శాఖలో ఏ ఒక్క అధికారి కూడా బాధితుల పక్షాన నిలబడిన దాఖలాలు ఏమాత్రం లేవు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి కొట్టు మిట్టాడుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు ఆ కుటుంబాలను ఆదుకున్న పాపాన పోలేదు.. కానీ వీరిని ఏ ప్రభుత్వాలు కూడా పట్టించుకోవడం గమనర్హం. దీంతో బ్రతుకు జీవుడా అంటూ చస్తూ బ్రతుకీడుస్తున్న కుటుంబాలెన్నో..

నగరంలో ఎన్నో ఏళ్ల క్రితం బిల్డింగు యజమానులకు వ్యక్తిగతంగా ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వడం జరిగింది. ప్రధాన రహదారుల్లో ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని గుర్తించాం వినియోగదారులతో మాట్లాడడం జరిగింది. వారికి కూడా ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచి వేయమని చెప్పడం జరిగింది.మార్చి బడ్జెట్ క్లోజ్ అయింది. ఏప్రిల్ నెలలో నగరంలో ప్రధాన రహదారులలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు కంచె వేయడానికి ఎస్టిమేషన్ రాసి ఉన్నతాధికారులకు పంపుతాం. బిల్లులు మంజూరైన తర్వాత ప్రధాన రోడ్ల ప్రక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు కంచెలు వేయిస్తాం. వాటినుండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. విద్యుత్ శాఖ డి వన్. సెక్షన్ ,ఏఈ నారాయణమ్మ,పాతూరు అనంతపురం

### మాయలమారి.. నారాయణమ్మదే రహదారి

విద్యుత్ శాఖలో ఏఈగా ఉన్న నారాయణమ్మ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తోంది. విధులు సక్రమంగా పనిచేయాల్సి ఉన్నప్పటికీ ఆమె తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ కాలయాపన చేస్తుంది. ధనార్జనే దయంగా పనిచేస్తున్న మీపై ఉన్నత అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాక ఆమె దురుసు ప్రవర్తన వల్ల సిబ్బంది తీవ్ర మనోవేదనకు గురవడమే కాక... ఆమె పరిధిలో పనిచేయాల్సిన సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో నగర ప్రజలు విద్యుత్ కష్టాల్లో మునిగిపోతున్నారు. వినియోగదారులతో కుమ్మక్కైన ఆమె రూపాయి కాయకంగా ముడుపులు కాజేస్తూ .. విధులకు తూట్లు పొడుస్తున్నారు.దీంతో నగర ప్రజలకు విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. విధి నిర్వహణలో ఆమె మాయలమారి మాటలు చెబుతూ కాలం గడుపుతోంది. కానీ నగరంలో డి1 పరిధిలో
విద్యుత్ సమస్యలు అనేకంగా కూరుకు పోయాయి. కానీ ఆమె ఫీల్డ్ లో పని చేయకపోవడం ఆమె నిర్లక్ష్య లోపమే.

**ప్రధాన రహదారి ప్రక్కనే అర్త్ లు ప్రమాదకరం**

అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ నితిన్ కాంప్లెక్స్ ప్రధాన గేటు ముందున్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగానే ఉంది. ఏళ్ల తరబడి కంచె లేకుండా ఉండడంతో ప్రమాదవశాత్తు వాహన దారులు, మూగజీవ ప్రాణాలు పోయే స్థితిలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు.ప్రధాన రహదారి కావడంతో జనసంచారం అధికంగా ఉన్నప్పటికీ కంచె వేయాల్సిన అధికారులు కళ్ళు మూసుకొని నగరంలో ప్రయాణం చేస్తున్నారు. రహదారుల ప్రక్కనే విద్యుత్ కేబుల్ల తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రమాదం అని తెలిసి కూడా అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం. ప్రాణాలు పోయిన తర్వాత అధికారులు తలలు పట్టుకుంటారే తప్ప.... ప్రమాదం జరగకనే జాగ్రత్తలు తీసుకోకపోవడం ... విధులలో నిర్లక్ష్యం వహించడం సర్వసాధారణమే.... అవుతోంది.

### విద్యుత్ శాఖ అధికారులు మరి ఇంత నిర్లక్ష్యమా

సప్తగిరి సర్కిల్ ప్రధాన రహదారిలో ఉన్న సౌమ్య లాడ్జ్ ముందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు కంచె లేకపోవడం ప్రమాదకరమే... ప్రధాన రోడ్లలో జనసంచారం ఎక్కువగా తిరుగుతున్న ప్రదేశంలో అది ఉండడం మరీ ప్రమాదకరంగా ఉంది. వినియోగదారుల నిర్లక్ష్యమో.. అధికారుల నిర్లక్ష్యమో... ఏమో మరి అర్థం కాని పరిస్థితి నగరంలో నెలకొంది. తెలిసి తప్పు చేయడం ఒక ఎత్తు అయితే... వాటిని పరిశీలించి పరిగణలోకి తీసుకొని తప్పనిసరిగా కంచె వేయాల్సి ఉంది. కానీ కంచె లేక ప్రమాదకరంగా మారడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇవేవీ తమకు పట్టనట్లు వ్యవహరించడం సమంజసమేనా....
ఉన్నపలంగా ప్రజల ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరు తీసుకుంటారనేది విద్యుత్ శాఖలో ప్రశ్నార్థకంగానే మిగిలింది. ప్రాణం పోయిన తర్వాత ఏ అధికారి కూడా స్పందించకపోవడం విద్యుత్ శాఖలో సాధారణమే. ప్రాణం కోల్పోయిన తర్వాత ఆ కుటుంబం రోడ్డును పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయినప్పటికీ విద్యుత్ ఏఈలు నిర్లక్ష్యం వీడరు. సౌమ్య లాడ్జ్ ముందు 100 కెవి ప్రధాన రహదారుల ప్రక్కనే ప్రమాదకరంగానే ఉంది. కంచె వేయాల్సిన వినియోగదారుడు వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. విద్యుత్ శాఖ అధికారులుప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వీరి వల్ల రోడ్డున పడుతున్న కుటుంబాలు ఎన్నో.

### అర్తులు ఫెయిల్ అవ్వడం వల్ల ఫ్రిడ్జ్ లు, గ్రీజర్లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోయే ప్రమాదం.

సప్తగిరి సర్కిల్ మేడ పెట్రోల్ బంక్ ప్రక్కన 63 కెవి ట్రాన్స్ఫార్మర్ ప్రధాన రహదారి ప్రక్కనే ఉంది. ఏళ్ల తరబడి వీటికి కంచె లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అధికారులు మారుతున్నారే తప్ప...




ట్రాన్స్ఫార్మర్లకు కంచె వేయకుండా మరిచారో... వినియోగదారుడుతో లాలూచీపడ్డారో.. ఏమో తెలియదు గానీ... విద్యుత్ శాఖలో ఎవరిష్టం వారిది. వీటిని అడిగే నాథుడే విద్యుత్ శాఖలో కరువయ్యారనే చెప్పవచ్చు. ఫీల్డ్ లో పని చేయాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అర్తులన్నీ రోడ్లకు ఆనుకునే ఉన్నా
ప్రమాదం అని తెలిసి నిర్లక్ష్యం. ట్రాన్స్ఫార్మర్లకు ఉన్న అర్తులు ఫెయిల్ అవ్వడం వల్ల ఇళ్లల్లో ఉన్న ఫ్రిడ్జ్ లు, గ్రీజర్లు, టీవీలు, ఫ్యాన్లు కాలి పోవడమే కాక... హై వోల్టేజ్ వచ్చినపుడు ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రికల్స్ మెటీరియల్ మొత్తం కాలిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక.. ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వీటన్నిటిని పరిశీలించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం.

### ట్రాన్స్ఫార్మర్ల మెయింటినెన్స్ సరిగా చేయించడం లేదనే విమర్శలు

సమ్మర్ టైంలో లైన్ మెన్ లు అప్రమత్తంగా ఉండి అర్తులను , విద్యుత్ లోడ్ బ్యాలెన్సింగ్ ను జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంది. లేనియెడల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం ఉంది. దీంతో విద్యుత్ అధికలోడు ఉన్న ట్రాన్స్ఫార్మర్లును ఏఈ పరిధిలో చూసుకోవాల్సి ఉంది. డీపీ నుంచి సెక్షన్ బోర్డులోకి కేబుల్లను సమ్మర్ సమయాలలో మాత్రమే మార్చాల్సి ఉంది. అయితే సిబ్బందితో ట్రాన్స్ఫార్మర్ల మెయింటినెన్స్ ను అధికారులు సరిగా చేయించడం లేదనే విమర్శలు ఎక్కువగా ఉన్నాయి.
నగరంలో ఏఈ ల దురుసు ప్రవర్తన వల్ల సిబ్బందితో సమన్వయ లోపం కొరవడుతోంది. విద్యుత్ అధికారులు కేవలం విధులకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఫీల్డ్ లెవల్ లో పనిచేయాల్సిన ఉన్నప్పటికీ అధికారులు కాలయాపన చేస్తున్నారు. సిబ్బందిపై అధిక ఒత్తిడి చేయడమే కాక ఇష్టాసారంగా ఏది పడితే అది నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ దూషించడం జరుగుతోందన్న విమర్శలు అధికంగానే ఉన్నాయి. అధిక ఒత్తిడితో పని పని చేస్తూ సిబ్బంది మాత్రం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్న విమర్శలు నగరంలో విద్యుత్ శాఖలో నెలకొన్నాయి. వీటన్నిటి పై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఏఈల, సిబ్బంది మధ్య కొరవడిన సమన్వయ లోకాన్ని సరిదిద్ది పని చేయించాల్సి ఉంది. కానీ ఏఈ దురుసు ప్రవర్తన వల్ల సిబ్బంది అనేక ఇబ్బందులకు గురవుతున్న
విమర్శలు ఉన్నాయి. దీంతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి ఏఈ దురుసు ప్రవర్తన పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఏఈ పై
ఏ మేరకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com